క్లుప్తంగా

మద్యం రవాణాపై పటిష్ట చర్యలు



పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న ఏఎస్పీ రాజేంద్ర

గూడూరు రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కడా మద్యం అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తిరుపతి జిల్లా సెబ్ ఏఎస్పీ రాజేంద్ర తెలిపారు. ఆయన శనివారం గూడూరు సమీపంలోని ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాలలో పోలీసు, సెబ్, మెరైన్ పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎక్కడైనా అక్రమంగా మద్యం రవాణా అవుతుంటే సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా భద్రతా చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

రూ.1.41 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టం



ముమ్మరంగా జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు

వెంకటగిరి(సైదాపురం) : వెంకటగిరి పట్టణంలో రూ.1.41 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటుచేస్తున్నారు. దీంతో పట్టణమంతా విద్యుత్ కాంతులు విరాజిల్లనున్నాయి. వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సూచనల మేరకు తిరుపతి ఎంపీ గురుమూర్తి రూ.1.41 కోట్లు మంజూరు చేశారు. వాటితో 2.450 కిలోమీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ సిస్టంను వెంకటగిరిలో ఏర్పాటుచేస్తున్నారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ వెంకటగిరిలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుచేయాని ఉద్దేశంతో రూ.1.41 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. గతంలో కూడా వెంకటగిరి మున్సిపాలిటీలో రూ.కోటితో ఎల్ఈడీ లైట్లు వేయించినట్టు పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీకి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మద్దతు



వెంకటగిరి రూరల్ : వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని గెలిపించుకునేందుకు తాము భాగస్వాములవుతామని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలు తెలిపారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రత్నం, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు రమణారావు శనివారం వైఎస్సార్‌సీపీ నేత బొలిగర్ల మస్తాన్‌యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ నేదురుమల్లి కుటుంబంతోనే వెంకటగిరి అభివృద్ధి సాధ్యమన్నారు.

కూటమిలో కనిపించని జెండాలు

చిల్లకూరు : గూడూరు నియోజకవర్గంలో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి నేతల్లో సమన్వయం లోపించింది. ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎవరికి వారు అన్నట్టు ప్రచారంలో పాల్గొంటున్నారు. జనసేన నాయకులు టీడీపీ జెండాను పట్టుకోవడం లేదు. దీంతో టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నామినేషన్ సమయంలో జనసేన నాయకులు కండువాను టీడీపీ అభ్యర్థి సునీల్‌కుమార్ మెడలో వేశారు. ఆయన అప్పటి వరకు తన మెడలో ఉన్న బీజేపీ, టీడీపీ, జనసేన కండువాలను తీసి పక్కన పడేశారు. దీనిపై కొంతమంది ఆయన్ను ప్రశ్నించగా ఈ కండువాలు ఎందుకయ్యా అని పేర్కొన్నారు. ఆ వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. నాటి నుంచి టీడీపీ, జనసేన నాయకుల మధ్య సఖ్యత లేదు. ప్రచారాల్లోనూ ఎవరికి వారు ప్రత్యేకంగా పాల్గొంటున్నారు. వీరు ఇప్పుడే ఇలా ఉంటే రేపు అధికారంలోకి వస్తే ఎలా ఉంటుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మి గ్రామోత్సవం

చిల్లకూరు : తూరుకనుపూరు పంచాయతీలోని ఈదులవారిపాళెంలో శుక్రవారం రాత్రి మహాలక్ష్మి గ్రామోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏడాదికొకసారి అమ్మవారికి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. సర్పంచ్ అన్నాడిశెట్టి నాగమ్మ ఆధ్వర్యంలో ఆమె కుమారుడు మల్లికార్జున్ ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారిని ట్రాక్టర్‌పై ఉంచి ఊరేగించారు.

పింఛన్ కోసం వచ్చి.. తుదిశ్వాస విడిచి..



వెంకట్రాజు(ఫైల్)

సైదాపురం:మండలంలోని లింగనపాళెంకు చెందిన ముద్దలూరు వెంకట్రాజు(82) పింఛను తీసుకునేందుకు వచ్చి వడదెబ్బ తగిలి శనివారం మృతి చెందారు. ఆయన కుమారుడు వెంకటేశ్వర్లుతో పాటు నెల్లూరులో ఉంటున్నారు. శనివారం పింఛను తీసుకోవడానికి స్వగ్రామా నికి బయలుదేరాడు. సచివాలయం సిబ్బంది ఫోన్ చేసి సైదాపురం వచ్చి పింఛన్ తీసుకోమని చెప్పారు. ఆయన అక్కడ దిగి పింఛను తీసుకు న్నారు. అక్కడి నుంచి స్వగ్రామానికి మండుటెండలో ఇంటికి వచ్చారు. ఎండ తీవ్రతను తట్టుకోలేక తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- వైఎస్సార్‌సీపీ మండల నేతలకు దిశానిర్దేశం

వెంకటగిరి(సైదాపురం) : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సా ర్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాల ని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన శనివారం ఎన్‌జేఆర్ భవనంలో వెంకటగిరి రూరల్, డక్కిలి, సైదాపురం మండలాల వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ వెంకటగిరి 10 ఏళ్ల టీడీపీ, మరో ఐదేళ్లు మరో ఎమ్మెల్యే వల్ల అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. గతంలో తమ తల్లిదండ్రులు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, రాజ్యలక్ష్మి చేసిన శాశ్వత అభివృద్ధి తప్ప మరొకటి లేదన్నారు. నియోజకవర్గంలోని మండలాల వారీగా ప్రజలకు అవసరమైన శాశ్వత పనులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టు చెప్పారు. అల్తూరుపాడు రిజర్వాయర్, వెంకటగిరి– కడప రోడ్డు, సైదాపురం మూత పడిన పాఠశాలలు తదితర పనులు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. 13న జరగనున్న పోలింగ్‌లో ప్రజలు ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా పోల్ మేనేజ్‌మెంట్‌ను చేపట్టాలన్నారు. వెంకటగిరి నుంచి అత్యధిక మెజారిటీ తీసుకువచ్చి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇద్దామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులురాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, వెంకటగిరి రూరల్ అధ్యక్షులు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, నాయకులు సదారెడ్డి, నాగయ్య, పంజాం ధనుంజయ, వెంకటేశ్వర్లు, డక్కిలి జేసీఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులురెడ్డి, మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

వెంకటగిరి(సైదాపురం) : ఎన్నికల్లో మంచి మనసుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఆయన శనివారం వెంకటగిరిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ గతంలో తమ తల్లిదండ్రులు మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి న్యాయవాదులకు ఇంటి స్థలాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. అది కార్యాచరణకు నోచుకోలేదన్నారు. తర్వాత వచ్చిన పాలకులు పట్టించుకోలేదని తెలిపారు. తనను గెలిపిస్తే న్యాయవాదుల సమస్యల పరిష్కరించడంతోపాటు



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కలను సాకారం చేస్తానని హామీ ఇచ్చారు. వెంకటగిరి రాజా కుటుంబ సభ్యుడు సర్వజ్ఞకుమార యాచేంద్ర, నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయ, కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, బొలిగర్ల మస్తాన్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతుశారద, న్యాయవాదులు, ఎల్ కోటేశ్వరరావు, బాబ్జి, వేణు, రాంప్రసాద్, బార్ అసోసియేషన్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే మా లక్ష్యం



చవటపల్లి ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి

కలువాయి: ప్రజా సంక్షేమం, అభివృద్ధే తమ లక్ష్యమని వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం కలువాయి మండలం చవటపల్లి, లలితానగర్, పెద్ద గోపవరం, చినగోపవరం, కేసీ గోపవరం, చింతలాత్మకూరు, బాలాజీరావుపేట, తోపుగుంట గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసినట్టు వివరించారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రతిపక్షాలు ఏకమై ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైనట్టు పేర్కొన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మంచి చేసిన సీఎం జగనన్నను ఆశీర్వదించాలని, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఆయనకు ప్రతి గ్రామంలోనూ ప్రజలు ఘన స్వాగతం పలికారు. జెడ్పీటీసీ బి.అనీల్‌కుమార్ రెడ్డి, పార్టీ కన్వీనర్ ఎంపీ కృష్ణారెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, పంగా పెంచలనరసారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి, జేసీఎస్ చైర్మన్ మాదాసు పవన్, నాయకులు రాధయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైఎస్సార్ సీపీ ధ్యేయం



గూడూరు ర్యాలీలో నాయకులతో కలిసి పాల్గొన్న మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : పేదల సంక్షేమమే వైఎస్సార్ సీపీ ధ్యేయమని గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన శనివారం గూడూరు రెండో పట్టణంలోని ఎస్ఆర్ఏ సెంటర్ నుంచి ఇందిరానగర్ వరకు భారీ ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. అంతకుముందు ఆయన గూడూరు మండలంలోని తిమ్మసముద్రం, వెంకటేశుపల్లి, కాంద్ర, అయ్యవారిపాళెం, మేకనూరు, తుంగపాళెం గ్రామా ల్లో ప్రచారం చేశారు. సీఎం జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చేవూరు విజయమోహన్‌రెడ్డి, గూడూడు పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నాసిన నాగులు, బత్తిని విజయకుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊటుకూరు మహేంద్రరెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి, మండ్ల సురేష్ బాబు, రాజేష్, మండి శ్రీనివాసులురెడ్డి, కిషోర్‌రెడ్డి, సుబ్రమణ్యం, నరసయ్య, సుభాన్, సుప్రియ, కిషోర్ రెడ్డి, అశోక్‌రాజు, బాలకృష్ణంరాజు, వెంకటేశ్వరరాజు, రాజా, ఖాదర్‌షఫి, బాలిబోయిన రమేష్, జహీర్, యద్దల నరేంద్రరెడ్డి, ఎంపీపీ బూదూరు గురవయ్య, వైస్ ఎంపీ పి.మెడనూలు శ్రీనివాసులురెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, 24 సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులురెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ బాబురెడ్డి, యల్లా శ్రీనివాసులురెడ్డి, మండ్ల సురేష్‌బాబు, మనుబోలు కృష్ణయ్య, రవిరాజు, మహేంద్ర, ప్రభాకర్‌రాజు, పెంచలరాజు, రాజశేఖ ర్, నారాయణరెడ్డి, రమేష్, అల్లం వెంకటరమణ, ఫణీంద్ర, దయాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మేరిగకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మహేంద్ర



వెంకటగిరి (సైదాపురం): వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన ఊటుకూరి మహేంద్రరెడ్డి వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి(ఎలక్షన్)గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

డీలర్‌పై ఈసీ వేటు



ఎన్నికల ప్రచారంలో పాల్గొని సస్పెండ్ అయిన డీలర్ వెంకటాద్రి

బాలాయపల్లి(సైదాపురం) : టీడీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బాలాయపల్లి మండలం కాట్రగుంట రేషన్‌షాపు డీలర్ వెంకటాద్రిపై ఈసీ వేటు వేసింది. ఆయన ఇటీవల ఆ గ్రామంలో జరిగిన టీడీపీ అభ్యర్థి ప్రచారంలో పాల్గొన్నారు. దీనిపై పలు దిన పత్రికల్లో కథనం ప్రచురితమైంది. అలాగే సోషల్ మిడియాలో వైరల్ అయింది. ఈ మేరకు స్పందించిన ఎన్నికల కమిషన్ వెంకటాద్రిని సస్పెండ్ చేసింది.

కండలేరులో 7.149 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం నాటికి 7.149 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 220 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 110 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పేదల తలరాతలు మారాలంటే జగనన్నే రావాలి



కోటలో ప్రచారం చేస్తున్న రేవంత్ చక్రవర్తి

కోట : పేదల తలరాతలు మారాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి తెలిపారు. ఆయన శనివారం కోటలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. కోట బజారువీధిలో ర్యాలీ చేస్తూ దుకాణదారులను కలుసుకుని ఓట్లు అభ్యర్థించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణమ్మ, ఉపసర్పంచ్ గాది భాస్కర్, ఎంపీటీసీ మొబీన్, రవి, సుబ్రమణ్యం, శివకుమార్ పాల్గొన్నారు.

విద్యానగర్‌లో..

మండలంలోని చెందోడు, విద్యానగర్‌లో సర్పంచ్ దేవారెడ్డి మాధవి, నాగూర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. పరంధామరెడ్డి, శేషురెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. అల్లంపాడులో పాదర్తి రాధాక్రిష్ణారెడ్డి, సర్పంచ్ ఈశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ దేవరాల రాంబాబు ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

చిల్లకూరులో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం

చిల్లకూరు : వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం చిల్లకూరులోని పలు కాలనీల్లో ప్రచారం చేశారు. శంకర గిరిజన కాలనీలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు నందవరం సుబ్బారావు, మాజీ సర్పంచ్ కోకోలు చంద్రశేఖర్, ఫిషర్ మెన్ సొసైటీ అధ్యక్షుడు వెంకటరమణయ్య, ఆళ్ల రాజేష్‌రెడ్డి, చల్లా అంకయ్య, గద్దం శీనయ్య, రాకేష్, అనీల్, ఫణీంద్ర, రఘు, రామయ్య, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

చవటపాళెంలో భారీ ర్యాలీ

గూడూరు రూరల్ : వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు యద్దల నరేంద్రరెడ్డి శనివారం సాయంత్రం దివిపాళెం పంచాయతీ చవటపాళెంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. అలాగే కందలి, తుంగపాళెం గ్రామాల్లో కూడా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బూదూరు గురవయ్య, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, రమేష్, సుధాకర్, భాస్కర్, అంకయ్య, రమణారెడ్డి, కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్లు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



విద్యానగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



ర్యాలీ చేస్తున్న యద్దల నరేంద్రరెడ్డి, నాయకులు



చిల్లకూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

వలంటీర్ వ్యవస్థపైనే జగనన్న తొలి సంతకం



మాట్లాడుతున్న రీజనల్ పరిశీలకులు ఎం.ఆర్.సి.రెడ్డి

- వైఎస్సార్ సీపీ రీజనల్ పరిశీలకులు ఎంఆర్‌సీ రెడ్డి
- రాజీనామా చేసిన వలంటీర్లు, బూత్ కన్వీనర్లతో సమావేశం

గూడూరు రూరల్ : ప్రజలు, ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ సేవలు చేయడానికి సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థకు అనుసంధానంగా వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారని రీజనల్ పరిశీలకులు ఎంఆర్‌సీ.రెడ్డి తెలిపారు. ఆయన శనివారం గూడూరులోని పీవీఆర్ కల్యాణ మండపంలో రాజీనామా చేసిన వలంటీర్లు, వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ పేదలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వలంటీర్లపైన టీడీపీ, జనసేన నాయకులు ఆరోపణలు చేయడం దారుణమన్నారు. రాజీనామా చేసిన వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలన్నారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా చూడాలని పిలుపునిచ్చారు. జగనన్న 2వ సారి ముఖ్యమంత్రి అయిన వెంటనే తొలి సంతకం వలంటీర్ వ్యవస్థ పునరుద్ధరణ పైనే పెడతారని పేర్కొన్నారు. ఎన్నికలకు వారం రోజులు మాత్రమే ఉందని, ప్రతి ఒక్కరూ కీలకంగా పనిచేయాలన్నారు. జగనన్న పరిపాలన, చంద్రబాబు పరిపాలనను ప్రజలకు వివరించి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా పోల్ మేనేజ్‌మెంట్ చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థలు తీసుకువచ్చి 2.45 లక్షల ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకులు కుట్రలు చేసి వలంటీర్లను విధులకు దూరం చేశారని దుయ్యబట్టారు. వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి జగనన్న గెలుపు కోసం పనిచేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, నియోజకవర్గ అదనపు పరిశీలకులు దువ్వూరు బాలచంద్రారెడ్డి, నాయకులు యద్దల నరేంద్రరెడ్డి, ఎంపీపీ గురవయ్య, జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊటుకూరు మహేంద్రరెడ్డి, పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, రాజేశ్వరరెడ్డి, వాయుగుండ్ల నాగరాజు, మాజీ కౌన్సిలర్లు నాసిన నాగులు, తాళ్లూరు శ్రీనివాసులు, బాలిబోయిన రమేష్, సుకన్య, షంషీర్, మగ్దూం మోహిద్దీన్, అజీజ్‌ఖాన్, కోదండరామయ్య, వాకాడు ఏఎంసీ చైర్మన్ కొడవలూరు దామోదర్‌రెడ్డి, మండ్ల సురేష్‌బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ కొట్టు ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించండి



కామకూరులో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

బాలాయపల్లి(సైదాపురం) : తన బిడ్డ, వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. ఆమె శనివారం బాలాయపల్లి మండలంలోని కామకూరు, ఎస్సీకాలనీ, ఎస్టీ కాలనీలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, రమణయ్య, కూనిరామయ్య, కాసరం నీలకంఠం, వెంకటసుబ్బయ్య, సుధాకర్, రామకోటి, కూను పరంధామయ్య, పెంచలయ్య, మస్తానయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

రామ్‌కు అండగా నిలవండి

వెంకటగిరి రూరల్ : వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తన బిడ్డ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి అండగా నిలవాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. ఆమె శనివారం వెంకటగిరిలోని 12, 16, 18 వార్డులకు చెందిన ప్రముఖ వైద్యులు, వ్యాపారులు, ప్రముఖ రాజకీయ నాయకులను కలిశారు. 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తమ కుమారుడిని ఆశీర్వదించి గెలిపించాలని అభ్యర్థించారు. ఇటీవల మృతిచెందిన ఎల్ఐసీ శ్రీహరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ప్రముఖ వైద్యులు కేవీ సత్యనారాయణ, డాక్టర్ జయ ప్రకాష్ సతీమణి, శ్రీహరికోట కృష్ణయ్య సతీమణి లక్ష్మి, బాబురెడ్డి సతీమణిని పరామర్శించారు. కలపాటి అంజినమ్మ, వైద్యులు రేఖ, హితేష్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు



వెంకటగిరిలో ప్రచారం చేస్తున్న నక్కా భానుప్రియ, దొంతుశారద, బొలిగర్ల మస్తాన్‌యాదవ్



డక్కిలి: నడింపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

డక్కిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని ఆ పార్టీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వారు శనివారం నడింపల్లిలో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. గోపాల్‌నాయుడు, పురుషోత్తమనాయుడు, బీ భాస్కర్‌నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, ఎం మురళీ, ఎం లక్ష్మీనారాయణరెడ్డి, బీ రమేష్‌రెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

వెంకటగిరి రూరల్ : వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం వెంకటగిరిలోని 18, 23, 24 వార్డుల్లో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. బొలిగర్ల మస్తాన్‌యాదవ్, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర్లు, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతుశారద, మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ ఉమామహేశ్వరి, విప్ పి.లక్ష్మి, కౌన్సిలర్లు ధనియాల రాధ, కందాటి కళ్యాణి, వహిదా, సుభావలి, ఆటంబాకం శ్రీనివాసులు పాల్గొన్నారు.

రేపటి నుంచి క్రికెట్ శిక్షణా శిబిరం

గూడూరు రూరల్ : గూడూరు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలోని ఏసీఏ సబ్ సెంటర్‌లో సోమవారం ఉదయం వేసవి క్రికెట్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్టు నెల్లూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, గూడూరు క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు కె.మునిగిరీష్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ గూడూరులో గత 30 ఏళ్లుగా వేసవిలో క్రికెట్ శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. 15 ఏళ్లలోపు పిల్లలు పాల్గొనవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ ఉదయం 7 గంటలకు వైట్ డ్రస్‌లో స్టేడియానికి పంపాలని కోరారు. ఈ శిక్షణ నెలరోజులు ఉంటుందని పేర్కొన్నారు. ఏసీఏ సబ్‌సెంటర్ కోచ్ లవకుమార్ మాట్లాడుతూ తనతోపాటు సీనియర్ ప్లేయర్లు వై.సురేంద్రరెడ్డి, మధు, నూరు, సుబ్రమణ్యం తదితరులు కోచింగ్ ఇస్తారని తెలిపారు. ఉదయం పిల్లలకు డైట్ కూడా ఇస్తామన్నారు. సమావేశంలో సీనియర్ క్రీడాకారులు పి.మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

16 మంది వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలతో కలవకొండ పంచాయతీకి చెందిన వలంటీర్లు



రాజీనామా పత్రాలు చూపుతున్న చేడిమాల, తిప్పగుంటపాళెం వలంటీర్లు

వాకాడు : మండలంలోని జమీన్‌కొత్తపాళెం సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 16 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను సెక్రటరీ ప్రవల్లికకు అందజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ రాజీనామా చేసినట్టు తెలిపారు.

23 మంది వలంటీర్ల రాజీనామా

చిల్లకూరు : మండలంలోని కలవకొండ, చేడిమాల, తిప్పగుంటపాళెం గ్రామాలకు చెందిన 23 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. పత్రాలను ఎంపీడీవో భానుమూర్తికి అందజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నాయకులు తమపై చేస్తున్న ఆరోపణలకు నిరసనగా రాజీనామా చేసినట్టు తెలిపారు.

క్లుప్తంగా

అత్యధిక మెజారిటీ కోసం కృషి



సమావేశంలో మాట్లాడుతున్న దువ్వూరు

దొరవారిసత్రం: ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తికి అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి అన్నారు. దొరవారిసత్రంలో శనివారం బూత్ కమిటీ సభ్యులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. దువ్వూరు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపుకోసం నాయకులతోపాటు, ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో పాటు పడాలని ఆయన కోరారు. ఈనెల 6న డీవీ సత్రం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కిలివేటి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ప్రచారాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కలసికట్టుగా రావాలన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ రమేష్, నాయకులు మునస్వామినాయుడు, రమణారెడ్డి, గోపిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్‌నాయుడు, వెంకటరమణయ్య, బాబునాయుడు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు



ఇరకంలో కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు

తడ: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర భద్రతా బలగాలు కవాతు నిర్వహిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ట్రైనీ ఐపీఎస్ అధికారి మనీష్ దేవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో శనివారం ఇరకం దీవిలోని వీధుల్లో భద్రతా బలగాలు కవాతు నిర్వహించాయి. అనంతరం ఐపీఎస్ అధికారి పాటిల్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ఎవరు ఎలాంటి కవ్వింపు చర్యలు, వివాదాలకు పాల్పడినా జీవిత కాలం తీవ్ర ఇబ్బందులు పడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట సీఐ మధుబాబు, తడ ఎస్‌ఐ నరసింహారావు ఉన్నారు.

డిప్యూటీ కమిషనర్ తనిఖీలు



మద్యం దుకాణంలో తనిఖీ చేస్తున్న డిప్యూటీ కమిషనర్ తదితర అధికారులు

నాయుడుపేటటౌన్: గుంటూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎస్‌వీవీఎన్ బాబ్జీరావు, ప్రకాశం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ వి.రేణుక జిల్లాలో శనివారం మద్యం దుకాణాల్లో తనిఖీలు చేశారు. పట్టణంలోని బైపాస్ రోడ్డుపై ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణంలో రికార్డులు, స్టాకు తదితర వివరాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మద్యం అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ క్రమంలోనే తడ వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును సైతం ఆకస్మికంగా తనిఖీలు చేసి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలు, నిబంధనలు వివరించామన్నారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవంటు హెచ్చరించారు. ఓజిలి ఏపీఎస్‌బీసీఎల్ ఐఎంఎల్ డిపోలో మద్యం స్టాకు, దానికి సంబంధించిన రికార్డులు పరిశీలించినట్లు వెల్లడించారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం

రాపూరు : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోనలో శనివారం పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 4 అభిషేకం, 5 గంటలకు సుప్రభాతం, 6 గంటకు పూలంగి సేవ చేపట్టారు. 10 గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను కల్యాణ మండపంలో కొలువుదీర్చి వివిధ రకాల ఆభరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణలతో కల్యాణం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ఊంజల్ సేవ చేశారు.

రేపటి నుంచి వేసవి క్రికెట్ శిక్షణశిబిరం

గూడూరు రూరల్ : గూడూరు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలోని ఏసీఏ సబ్ సెంటర్‌లో సోమవారం వేసవి క్రికెట్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు నెల్లూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు కె.మునిగిరీష్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ గూడూరులో గత 30 ఏళ్లుగా వేసవిలో క్రికెట్ శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. 15 ఏళ్లలోపు పిల్లలు ప్రతిరోజూ ఉదయం 7 గంటలకు వైట్ డ్రస్‌లో స్టేడియానికి రావాలని కోరారు. ఈ శిక్షణ నెల రోజులు ఉంటుందని పేర్కొన్నారు.

మోసాల నాయకుడు చంద్రబాబు

- అధికార దాహంతోనే మూడు పార్టీలతో పొత్తు
- జగనన్నను మరోసారి సీఎంగా చేసుకుందాం
- సంక్షేమ పాలన మళ్లీ తెచ్చుకుందాం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య



ఓజిలి: అత్తివరంలో సంజీవయ్యను సన్మానిస్తున్న బాబురెడ్డి, పాల్వూరు శ్రావణి, జ్యోతి



పెళ్లకూరు: గజమాలతో కిలివేటి సంజీవయ్యకు స్వాగతం పలుకుతున్న నాయకులు



అత్తలపాలెం గ్రామంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెళ్లకూరు: అబద్ధాలకు, మోసాలకు నాయకుడు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోసనూరు, బంగారంపేట, చిల్లకూరు, జీలపాటూరు, పెళ్లకూరు తదితర గ్రామాల్లో డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డితో కలిసి పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని మూడు పార్టీలతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు ఓటమి భయంతో అలవిగాని హామీలు గుప్పిస్తూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని చెప్పారు. అలాంటి మోసగాడికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సంజీవయ్య ప్రజలకు సూచించారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేక మూడు పార్టీలతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు నిరంతరం అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నాడని చెప్పారు. కుట్రలు చేసే చంద్రబాబును, బూతులు తిట్టే పవన్‌ను, రాజకీయ జ్ఞానం లేని లోకేష్‌ను నమ్మొద్దని సూచించారు. జనరంజక పాలన అందించిన జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అర్హతే ప్రామాణికంగా అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన జగన్ సుపరిపాలన రామరాజ్యాన్ని తలపించిందన్నారు. కుట్ర రాజకీయాలు చేసే చంద్రబాబు, ప్యాకేజీ దత్తపుత్రుడు పవన్ మాటలను పట్టించుకోకుండా ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు.

భారీ ఆధిక్యమే లక్ష్యం

గత ఎన్నికల్లో సాధించిన మెజారిటీ కంటే ఇప్పుడు భారీ ఆధిక్యంతో సంజీవయ్యను గెలిపించడమే లక్ష్యమని డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి అన్నారు. జగనన్న సుపరిపాలనలో సంక్షేమ ఫలాలు అందుకున్న లబ్ధిదారులందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పాలూరు మహేంద్రరెడ్డి, మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, నాయకులు కొండూరు రామకృష్ణంరాజు, కామిరెడ్డి అమరేంద్రరెడ్డి, ఎల్లు మోహన్, అనీల్‌రెడ్డి, వేణుయాదవ్, శేఖర్‌రెడ్డి, హరిబాబురెడ్డి, ప్రసాద్, పాండురంగయ్య, కృష్ణయ్య, వినోద్‌కుమార్‌రెడ్డి, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నకే సాధ్యం

ఓజిలి: రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పరిపాలన మళ్లీ కొనసాగాలంటే సీఎంగా జగనన్నను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీయ్య అన్నారు. మండలంలోని కొత్తచెరువు, అత్తివరం, కుందాం, తిరుమలపూడి, ముమ్మాయపాళెం, మనవాలి గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేపట్టారు. ఓటర్లందరూ ఫ్యాను గుర్తుకు ఓటేసి తనను, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని అభ్యర్థించారు. అంతకంటే ముందుగా గ్రామానికి విచ్చేసిన సంజీవయ్యను మాజీ మండల కన్వీనర్ బాబురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పాల్వూరు శ్రావణి, పెద్ద చెంగయ్య, రవీంద్రబాబు శాలువాలతో సత్కరించి గజమాలతో సన్మానించారు. అక్కడి నుంచి కుందాం చేరుకున్న సంజీవయ్యకు పీఏసీఎస్ అధ్యక్షుడు రాజారామిరెడ్డి, నాయుడుపేట ఏఎంసీ డైరెక్టర్ పాకనాటి ప్రవీణా, శేఖర్‌లు హారతులు పట్టి గజమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రవీంద్రరాజు, ఎంపీటీసీ కొట్టు శేఖర్, మండల కన్వీనర్ హరనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, సర్పంచ్‌లు మహేందర్‌రెడ్డి, గోపాలయ్య, కనకదుర్గారమణి, సుజాత, నాయకులు వేణురెడ్డి, రాజారెడ్డి, మహేంద్రా, ఎద్దు పెంచలయ్య, రామచంద్రరాజు, పీ చంద్రమోహన్, కే బాబు, శ్రీధర్‌రెడ్డి, అనీల్‌రెడ్డి, మునేంద్రా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్తివరం ఉన్నత పాఠశాలకు చెందిన కే అవినాష్ మండల తృతీయస్థానంలో నిలిచినందుకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శాలువాతో సన్మానించి అభినందించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాఠశాలలను నాడు–నేడు పథకం ద్వారా అభివృద్ధి చేసి విద్యార్థులకు వసతులు కల్పించారని చెప్పారు.

వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం

నాయుడుపేటటౌన్: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశ్వసనీయతకు ప్రజలు పట్టం కడుతూ జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించడం తథ్యం అంటూ ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని విన్నమాల గ్రామంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు వేణుంబాక లక్ష్మీనారాయణ రెడ్డి సారథ్యంలో శనివారం సాయంత్రం ఆ పార్టీ శ్రేణులతో కలసి ముమ్మరంగా ప్రచారం చేశారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తులకు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలంటూ కోరారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ దాని కూటమి పార్టీలు ప్రజలను మోసం చేసి అధికారంలో వచ్చేందుకు మళ్లీ మోసపూరిత హామీలు ఇస్తున్నారని గుర్తుచేశారు. ఈ సారి ప్రజలు ఆ కూటమిని నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. విన్నమాల పరిధిలోని పలు ప్రాంతాల్లో లక్ష్మీ నారాయణ రెడ్డి, స్థానిక కౌన్సిలర విన్నమాల గోపాలయ్య, రాయపు శేఖర్ తదితర నాయకులతో కలసి ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అరవభూమి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు నల్లు కస్తురయ్య, మెస్ భాస్కర్ రెడ్డి, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రచారం

నాయుడుపేటటౌన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట అసెంబ్లీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ప్రచారం చేపట్టనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి శనివారం తెలిపారు. మండల పరిధిలోని పుదూరు గ్రామంలో ఆదివారం ఉదయం ప్రచారాన్ని ప్రారంభించి పూడేరు, అరవపెరిమిడి, గొట్‌ప్రిప్రోలు, దార్వకపురం, భీమవరం, చిగురుపాడు, తిమ్మాజికండ్రిగ, మేనకూరు పంచాయతీల్లో రాత్రి వరకు సంజీవయ్య ప్రచారం ఉంటుందని తెలిపారు.

జగనన్నను గెలిపించుకుందాం

ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంగా చేసుకుంటేనే నవరత్న పథకాల ప్లస్‌తో అందరి జీవితాల్లో వెలుగులు నింపుతారని కిలివేటి సంజీవయ్య సతీమణి కిలివేటి సుభాషిణి పేర్కొన్నారు. నాయుడుపేట పట్టణంలోని 11 వ వార్డు పరిధిలో పార్టీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి సారథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, సంజీవయ్య కుమార్తె డాక్టర్ కిలివేటి దివిజ, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి, పాపాడి చంద్రారెడ్డి తదితర నాయకులతో కలసి సుభాషిణమ్మ ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఈవీఎంలో ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కటకం జయరామయ్య, ఈదా రత్నశ్రీ, చదలవాడ కుమార్, దార రవి, గంధవల్లి భరత్, కావేరిపాకం భాను ప్రసాద్, ఎం మహేష్, గాదం శెట్టి మోహన్ రావు, సాధు మోహన్, బాలకృష్ణ రెడ్డి, విద్యార్థి విభాగ పట్టణ అధ్యక్షులు తేజ రెడ్డి, అనపల్లి లక్ష్మయ్య, చిన్నా, హరితీ రెడ్డి, మైనారిటీ నాయకులు కింగ్స్‌వే జీలాని, షేక్ షబ్బీర్, షేక్ రఫీ పాల్గొన్నారు.



నాయుడుపేట: విన్నమాలలో ప్రచారం చేస్తున్న కట్టా సుధాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి







నాయుడుపేట: విన్నమాలలో వైఎస్సార్ సీపీ నాయకులకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు, ప్రచారంలో ఎమ్మెల్యే సంజీవయ్య సతీమణి కిలివేటి సుభాషిణి, నాయుడుపేటలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక, ఎమ్మెల్యే కుమార్తె దివిజ, రాజారెడ్డి



పారిశ్రామిక ప్రగతి..

మారిన జీవన గతి

- సెజ్‌రాకతో మారిన ఆర్థిక స్వరూపం
- విహంగాల నెలవు నేలపట్టు
- భారత కీర్తి కిరీటం షార్ సెంటర్

సూళ్లూరుపేట: తమిళనాడు రాష్ట్రానికి అంత్యంత చేరువగా ఉన్న సూళ్లూరుపేట నియోజకవర్గం రాజకీయ చైతన్యానికి పెట్టిందిపేరు. ఈ నియోజకవర్గంలో ప్రపంచ గుర్తింపు పొందిన శ్రీహరికోట రాకెట్ కేంద్రం, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉప్పునీటి సరస్సు పులికాట్ సరస్సు 620 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉంది. దేశంలోనే ఎంతో ప్రాచుర్యంలో ఉన్న నేలపట్టు పక్షుల రక్షితకేంద్రం ఉంది. భీములవారిపాళెం వద్ద పడవల రేవు ఉంది. నియోజకవర్గంలో పర్యాటక పరంగా మంచి వనరులున్నాయి. మేనకూరు, మాంబట్టు ప్రాంతాల్లో ఉన్న సెజ్‌ల్లో సమారు వంద కంపెనీలున్నాయి. సూళ్లూరుపేట–సత్యవేడు నియోజకవర్గాల్లోని తడ, వరదయ్యపాళెం, సత్యవేడు మండలాల్లో విస్తరించి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీసిటీ సెజ్ ఉంది. ఈ సెజ్‌లో బహుళజాతి కంపెనీలు సుమారు 300 వరకు ఉన్నాయి. ఈ కంపెనీల్లో సుమారు లక్ష మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. 2004లో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి వచ్చిన తరువాతనే ఈ నియోజకవర్గంలో పారిశ్రామికంగా అభివృద్ధి జరిగింది. సెజ్‌లు ఏర్పడడం, అందులో బహుళజాతి కంపెనీలు రావడంతో ఈ ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో రైతులు, వ్యవసాయ కూలీలుగా ఉన్న వారి జీవితాల్లో వెలుగులు వచ్చాయని చెప్పాలి. ఎందుకంటే 2004కు ముందు కరువు కాటకాలతో అల్లాడిపోయిన జనానికి ఆ తరువాత కంపెనీలు రావడంతో అందరి జీవన విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. ఈ ప్రాంతంలో అందరూ ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్నారు. ఇదంతా వైఎస్ రాజశేఖరరెడ్డి చలువే మరి.

1955 నుంచి ఇప్పటివరకూ ఎమ్మెల్యేలు వీరే!

సంవత్సరం	విజేత	(పార్టీ)	మెజారిటీ
1955	మేర్లపాక మునస్వామి	(కాంగ్రెస్)	-
1962	పసుపులేటి సిద్ధయ్యనాయుడు	(కాంగ్రెస్)	2,246
1967	పిట్ల వెంకటసుబ్బయ్య	(స్వతంత్ర)	1,853
1972	పిట్ల వెంకటసుబ్బయ్య	(కాంగ్రెస్)	11,419
1978	పిట్ల వెంకటసుబ్బయ్య	(కాంగ్రెస్)	21,414
1983	నట్టి ప్రకాశం	(టీడీపీ)	18,081
1985	మదనంబేటి మణెయ్య	(టీడీపీ)	27,759
1989	పసల పెంచలయ్య	(కాంగ్రెస్)	1,502
1994	పరసా వెంకటరత్నయ్య	(టీడీపీ)	27,001
1999	పరసా వెంకటరత్నయ్య	(టీడీపీ)	9,995
2004	నెలవల సుబ్రమణ్యం	(కాంగ్రెస్)	8,815
2009	పరసా వెంకటరత్నయ్య	(టీడీపీ)	5,367
2014	కిలివేటి సంజీవయ్య	(వైఎస్సార్‌సీపీ)	3,726
2019	కిలివేటి సంజీవయ్య	(వైఎస్సార్‌సీపీ)	61,292

రాజకీయ పోరు

రాజకీయంగా నియోజకవర్గంలో ఆరు మండలాలు 128 పంచాయతీలున్నాయి. సూళ్లూరుపేట, నాయుడుపేట లాంటి పెద్ద పట్టణాలుండడం ఈ నియోజకవర్గం ప్రత్యేకత. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1983 వరకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే హవాగా ఉండేది. 1983 నుంచి తెలుగుదేశం పార్టీ హవా పెరిగింది. 1983 నుంచి 2019 వరకు తొమ్మిదిసార్లు జరిగిన సాధారణ ఎన్నికల్లో ఐదు సార్లు టీడీపీ, మూడు సార్లు కాంగ్రెస్, ఒక్కసారి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు అధికారం చేపట్టారు. 2011లో ఆవిర్భవించిన వైఎస్సార్ సీపీ 2014లో మొట్టమొదటిసారిగా ఎన్నికల్లోకి దిగి వటవృక్షంలా నాటుకుపోయిన టీడీపీని కూకటివేళ్ల సహా పెకలించి మరీ ఓడించింది. మళ్లీ 2019 ఎన్నికల్లో టీడీపీ అడ్రస్‌నే గల్లంతు చేస్తూ 61,292 వేలు పైచిలుకు మెజారిటీతో కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రంలో మూడోస్థానంలో మెజారిటీ సాధించి టీడీపీ కంచుకోటను బద్దలు కొట్టి వైఎస్సార్ సీపీ కంచుకోటగా మార్చుకుంది. 2014లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య 3,726 ఓట్ల మెజారిటీతో విజయం సాధించగా 2019కి వచ్చేసరికి 61,292 వేలు ఓట్ల మెజారిటీ సాధించి తిరుగులేని విజయాన్ని సాధించారు. ఆరోసారి టికెట్ తెచ్చుకున్న పరసా వెంకటరత్నయ్య కిలివేటి సంజీవయ్య చేతిలో వరుసగా రెండుసార్లు ఓటమిపాలయ్యారు. 2024లో కూడా ముచ్చటగా మూడోసారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టడానికి వైఎస్సార్‌సీపీ ఉవ్విళ్లూరుతోంది.

డీబీటీ పథకాలతో లబ్ధి..

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి(రూ.కోట్లలో)
అమ్మఒడి	39,276	113.98,65,659
జగనన్న విద్యాదీవెన	17,537	60,09,32,923
జగనన్న వసతిదీవెన	15,084	24,92,13,645
వైఎస్సార్ రైతు భరోసా	34,381	149,52,35,250
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	272	31.57.806
వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు	5,601	35,39,442
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	4841	3,72,66,964
వైఎస్సార్ మత్స్యకార భరోసా	2,417	7,63,00,000
వైఎస్సార్ పింఛన్ కానుక	45,863	557,97,79,883
వైఎస్సార్ చేయూత	22,001	114,09,53,023
వైఎస్సార్ ఆసరా	44,718	150,79,62,897
వైఎస్సార్ సున్నావడ్డీ(పొదుపు)	63,395	25,35,78,775
వైఎస్సార్ కాపు నేస్తం	847	3,35,85,000
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	1936	5,15,40,030
వైఎస్సార్ కల్యాణమస్తు	96	80,15,000
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	9747	44,89,25,007
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	6262	4,58,66,600
హౌసింగ్	4873	44,68,95,848
వైఎస్సార్ బీమా	887	11,18,38,073
వైఎస్సార్ వాహనమిత్ర	2133	6,46,70,000
వైఎస్సార్ నేతన్ననేస్తం	135	1,04,16,000
జగనన్న చేదోడు	1,420	3,16,20,000
ప్రత్యేక కోవిడ్ సహాయం	77,330	7,88,30,000
జగనన్న తోడు	6,396	32,84,859
మొత్తం	4,07,548	1143,32,60,487

నాన్ డీబీటీ పథకాలతో లబ్ధి

ఇళ్ల స్థలాలు	9,212	203,32,50,000
జగనన్న విద్యాకానుక	19,506	19,44,48,832
ట్యాబ్‌లు	2,503	3,31,58,666
జగనన్నతోడు (రుణాలు)	12,814	23,66,74,248
జగనన్న గోరుముద్ద	17,226	17,33,82,370
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	22,724	44,41,63,220
ఇంటింటికీ రేషన్	86,471	181,70,93,456
మొత్తం	86,471	493,21,70,792

సూత్రధారులు రెడ్డి సామాజికవర్గీయులు

సూళ్లూరుపేట నియోజకవర్గానికి 1955 నుంచి 2019 దాకా 14 సార్లు జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆరు సార్లు కాంగ్రెస్, ఐదు సార్లు టీడీపీ, రెండుసార్లు వైఎస్సార్‌సీపీ, ఒక్కసారి స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. ఇక్కడ రాజకీయ ఉద్దండులున్నప్పటికీ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం కావడంతో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే గాడ్‌ఫాదర్లుగా వ్యవహరించి, అభ్యర్థులను గెలిపించుకుంటూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే బద్దెపూడి పేరారెడ్డి, బద్దెపూడి వేణుగోపాల్‌రెడ్డి, వాకాటి నారాయణరెడ్డి, ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీకి వేనాటి మునిరెడ్డి, వేనాటి రామచంద్రారెడ్డి, వేనాటి సతీష్‌రెడ్డి గాడ్‌ఫాదర్లుగా వ్యవహరిస్తున్నారు. వైఎస్సార్‌సీపీలో కూడా దబ్బల రాజారెడ్డి, ఆయన తనయుడు దబ్బల శ్రీమంత్‌రెడ్డి, దువ్వూరు బాలచంద్రారెడ్డి, కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి లాంటి వారు గాడ్‌ఫాదర్లుగా వ్యవహరిస్తూ పార్టీలను నడుపుతున్నారు. ఆనాటి నుంచి నేటి వరకు ఈ నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం వారు చక్రం తిప్పుతుండడం విశేషం.